కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

గంగారం: కోమట్లగూడెంలో కోదండరామాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం

దంతాలపల్లి: కుమ్మరికుంట్లలో నిర్వహించిన సీతారామ కల్యాణ మహోత్సవం సందర్భంగా తలంబ్రాలు పోస్తున్న భక్తులు

చిన్నగూడూరు : ఉగ్గంపల్లిలో సీతారామ కల్యాణాన్ని స్థానికులతో కలిసి తిలకిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా

బయ్యారం: కోదండరామ స్వామి ఆలయంలో కల్యాణం సందర్భంగా అమ్మవారి మంగళసూత్రం చూపుతున్న వేద పండితుడు

ఉత్సవ విగ్రహాలకు ముత్యాల తలంబ్రాలు పోస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు

వైభవంగా రాములోరి కల్యాణం

జిల్లా వ్యాప్తంగా కనులపండువగా నిర్వహణ

- తిలకించిన తరించిన భక్తజనం
- హాజరైన పలువురు ప్రముఖులు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 17 : శ్రీరామనవమి సందర్భంగా బుధవారం సీతారాముల కల్యాణం జిల్లా వ్యాప్తంగా కనులపండువగా జరిగింది. పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయం, రామచంద్రపురంలోని రామాలయం, పాత బజారులోని ఆంజనేయస్వామి ఆలయం మార్కండేయ గుడి, వివేకానంద చౌరస్తాలో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. ప్రధానంగా గాంధీపార్క్ సమీపంలో ఉన్న రామాలయంలో నిర్వహించిన కల్యాణానికి ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీనాయక్, రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ సీతారాముల కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సీఎం ప్రధాన సలహా దారు చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన్ను గజమాలతో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న పాల్గొన్నారు.

శనిగపురం, అనంతాద్రి ఆలయాల్లో..

మహబూబాబాద్ మండలంలోని శనిగపురంలో భక్తులు ఉదయం సీతారాముల విగ్రహాలను ఊరేగించారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరామ ఆలయ కమిటీ చైర్మన్ రాంశెట్టి వీరేందర్, ప్రధాన కార్యదర్శి పద్మం ఉపేంద్రమ్మ, కోశాధికారి చిట్టిమల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చిన్న భిక్షపతి, బానోత్ రమేశ్, గంధసిరి వేమన, విష్ణు పాల్గొన్నారు. అనంతాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెడ్యాల, ముడుపుగల్, జంగిలికొండ, వేంనూరులో సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు.

బయ్యారం, కొత్తపేట ఆలయాల్లో..

బయ్యారం: బయ్యారం, కొత్తపేట, ఇర్సులాపురం, బల్యతండా రామాలయాల్లో సీతరాముల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. బయ్యారం కోదండరామ చంద్రస్వామి ఆలయంలో పురోహితులు అవధానుల మహాదేవశర్మ, సాయి తరుణ్ శర్మ, పదిలోజ్ వీరబ్రహ్మాచారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు పాల్గొని పూజలు నిర్వహించారు. పుర వీధుల్లో శోభాయాత్ర కోలాటం, నృత్యాలతో ఘనంగా నిర్వహించారు.

డోర్నకల్ రైల్వే రామాలయంలో..

డోర్నకల్: డోర్నకల్ రైల్వే రామాలయంలో సీతారాముల కల్యాణం కనులపండువగా జరిగింది. ఉయ్యాలవాడలో భక్తులకు ఆలయ ధర్మకర్త నున్న రమణ మహా అన్నదానం చేశారు. రైల్వే రామాలయంలో కల్యాణం వేడుకలో సీఐ ఉపేందర్‌రావు పాల్గొన్నారు.



కురవి: కురవి కల్యాణ వేడుక, బయ్యారం: ఊరేగింపుగా స్వామివారి వస్త్రువులు తీసుకొస్తున్న భక్తులు

చిన్నగూడూరు, జయ్యారం ఆలయాల్లో..

చిన్నగూడూరు: మండల కేంద్రంతోపాటు జయ్యారం, గుండంరాజుపల్లి, పగిడిపల్లి తదితర గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఉగ్గంపల్లిలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, విస్సంపల్లిలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని తిలకించారు.

నర్సింహులపేట, పెద్దనాగారంలో..

నర్సింహులపేట: మండల కేంద్రంతోపాటు పెద్దనాగారం, కొమ్ములవంచ, జయపురం, పడమటిగూడెం, రామన్నగూడెం గ్రామాల్లో సీతారామ కల్యాణం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నూతన విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ చేయగా పండితులు శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు కల్యాణ తంతు చేశారు. కొమ్ములవంచలో మైదం మల్లయ్య దేవాలయానికి రంగులు వేయించి, అన్నదానం ఏర్పాటు చేశారు.

కురవి, సీరోలు మండలాల్లో..

కురవి: మండల కేంద్రంలో రాములవారి కల్యాణం ఘనంగా జరిగింది. ఎస్సై గోపి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కర్నాటి మోహన్‌రావు, వాసు, శ్రీరాంప్రకాశ్, వెంకన్న, వేమి శెట్టి సంతోష్, కొదుమూరి వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ సంగెం భరత్ దంపతులు, కురవి గ్రామపెద్దలు, కురవి ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు. సీరోలు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ ఎడవెల్లి వెంకట్‌రెడ్డి, శ్యామల రంగమ్మ, నాగేశ్వర్‌రావు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కోమట్లగూడెంలో..

గంగారం: మండలంలోని కోమట్లగూడెంలోని కోదండరామాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సురేష్, వైస్ చైర్మన్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి భక్తులు తరలి వచ్చారు. ఆలయ అర్చకుడు కృష్ణమాచారి రాములోరి కల్యాణోత్సవాన్ని మంత్రోచ్చారణ మధ్య జరిపించారు. దుర్గం వేణు ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు.

గార్ల, అంబేద్కర్ నగర్, చిన్న కిష్టాపురంలో..

గార్ల: మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనం, అంబేద్కర్ నగర్, చిన్న కిష్టాపురంలలో రాములోరి కల్యాణం ఘనంగా నిర్వహించారు. చిన్న కిష్టాపురంలో భక్తులకు అన్నదానం పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించారు. భక్తులు కల్యాణం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నర్సింహులపేటలో సీతారాముల కల్యాణంలో మంగళసూత్రం చూపుతూ..

ఇనుగుర్తి మండలంలో..

ఇనుగుర్తి: మండల వ్యాప్తంగా సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. అభయాంజనేయస్వామి ఆలయాల్లో సీతారాముల కల్యాణ పూజలను భక్తులు నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో ఊరేగించారు. ఆలయకమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మరిపెడ, ఎర్రర్లలో..

మరిపెడ : మున్సిపల్ కేంద్రంతోపాటు ఎర్రర్ల, గుండెపూడి, తానంచర్ల, తండధర్మారం గ్రామాల్లో రాములోరి కల్యాణ వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి. ఎర్రర్లలో కేతిరెడ్డి భారతీ, సుధీర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కల్యాణ వేడుకలు జరిగాయి. మున్సిపల్ కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఆలయ నిర్మాణకర్త, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జే.రాంచంద్రునాయక్, రాష్ట్ర నాయకులు నూకల నరేశ్‌రెడ్డి, పానుగోతు రాంలాల్, గంధసరి అంబరీష, నూకల నరోత్తమరెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో.. కూడళ్లలో..

పెద్దవంగర : మండలంలోని ఆలయాలు, ప్రధాన కూడళ్లలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య నిర్వహించగా గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. అన్ని గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

దంతాలపల్లి మండల వ్యాప్తంగా..

దంతాలపల్లి : మండలంలో దంతాలపల్లి, కుమ్మరికుంట్ల, పెద్దముప్పారం, దాట్ల, బొడ్లాడ, రేపోణి గ్రామాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. భక్తులు పట్టువస్త్రాలు సమర్పించి కల్యాణ మహోత్సవాన్ని జరిపించారు. కుమ్మరికుంట్లలో యువకుడు రాములోరి కల్యాణం ఘనంగా నిర్వహించారు. మహా అన్నదానం నిర్వహించారు.

గుండం గుడితండాలో..

కొత్తగూడ: మండలంలోని గుండం గుడితండాలో రాజరాజేశ్వరస్వామి శివాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేద పండితుడు భానుప్రసాద్ మంత్రోచ్చారణతో చలువ పందిళ్లు, ముత్యాల తలంబ్రాలు, సన్నాయి మేళాలు, దివ్య మంగళహారతులతో జరిపించారు.

తొర్రూరు డివిజన్ కేంద్రంలో..

తొర్రూరు : పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, రాజా రామ్మోహన్‌రెడ్డి దంపతులు తొర్రూరులోని టీచర్స్ కాలనీ, దుబ్బతండా అభయాంజనేయస్వామి ఆలయం, మాటేడులోని రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. తొర్రూరులో పాటిమీద రామాలయం వద్ద చాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరు ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. అమ్మాపురం సీతారామచంద్ర స్వామి దేవాలయం, పాటిమీద రామాలయం, మురళీకృష్ణ మందరంలో ఆర్యవైశ్య సంఘాలు, వాసవీ క్లబ్‌ల ఆధ్వర్యంలో, స్వామి వివేకానంద యువజన సంఘం ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకల్లో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీరామగిరిలో..

నెల్లికుదురు : మండలంలోని శ్రీరామగిరిలో శ్రీ వివేకనందా సాంస్కృతిక కళాసమితి ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కళాకారుల కోలాటాల నడుమ సీతమ్మవారిని ఊరేగింపుగా తీసుకొచ్చి ఎదుర్కోలు నిర్వహించి కల్యాణ తంతు జరిపించారు. మదనతుర్తి, మండల కేంద్రంలో కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీరామగిరిలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు సతీసమేతంగా పాల్గొన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు వచ్చే ఏడాది సీతారాముల కల్యాణమహోత్సవం నాటికి గ్రామంలో ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. కళాధర్ రాజు, గొల్లపల్లి యాదగిరి, మాజీ సర్పంచ్‌లు వలబోజు వెంకటేశ్వర్లు, కొమ్ము అనిల్ పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో..

గూడూరు: మండలంలోని గూడూరు, నాయకపల్లి, కొల్లాపురం గ్రామాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్రవణ్‌కుమార్‌రెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు, మాజీ సర్పంచ్ నునావత్ సర్పంచ్ తలంబ్రాలు సమర్పించారు. వేములపల్లి మోహన్ భక్తులకు ప్రసాద వితరణ చేశారు. లక్ష్మీనారాయణస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

గార్ల: మండల కేంద్రంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

ఇనుగుర్తి: చిన్ననాగారంలో కల్యాణ మహోత్సవంలో భక్తులు

దంతాలపల్లి: కుమ్మరికుంట్లలో సీతారామ కల్యాణ మహోత్సవం సందర్భంగా తలంబ్రాలు పోస్తున్న భక్తులు

మరిపెడ : ఎర్రర్ల రామాలయంలో కల్యాణ వేడుకలు

మహబూబాబాద్ రూరల్: శనిగపురం రామాలయంలో సీతారాముల కల్యాణంలో ఆలయ కమిటీ సభ్యులు

నెల్లికుదురు : శ్రీరామగిరిలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

కొత్తగూడ: కొత్తగూడ గుండం శివాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలను పాల్గొన్న భక్తులు

రాములోరి పెళ్లిలో ముస్లిం

సీతారాముల కల్యాణంలో పూజలు చేస్తున్న ముస్లిం

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 17 : మహబూబాబాద్ పట్టణంలోని ఓ కాలనీలో బుధవారం జరిగిన సీతారాముల కల్యాణంలో ఓ ముస్లిం పాల్గొని ప్రత్యేక పూజలు చేశాడు. సుశ్రుత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణ తంతు నిర్వహణలో ఎండీ ఖాసిం పాల్గొన్నాడు. హిందులతో కలిసి కల్యాణ వేడుకలో పాల్గొని వేదపండితుల ప్రవచనాలతో ప్రత్యేక పూజలు చేశాడు.

తొర్రూరు : తొర్రూరులోని టీచర్స్ కాలనీలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినీ రాజా రామ్మోహన్‌రెడ్డి దంపతులు

తొర్రూరులో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న ఝాన్సీరెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

గూడూరు : గూడూరులో సీతారాముల కల్యాణంలో మంగళసూత్రధారణ

పెద్దవంగర : గంట్లకుంటలో శ్రీయేనే నర్సింహస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

గొల్లచర్లలో చలివేంద్రం ప్రారంభం

డోర్నకల్, ఏప్రిల్ 17: మండలంలోని గొల్లచర్లలో కళ్లెపు సత్యవతి జ్ఞాపకార్థం కుమారుడు అఖిల భారత గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కళ్లెపు సతీశ్‌గౌడ్ బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేసి తండ్రి కళ్లెపు నారాయణ చేతులమీదగా ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, మాజీ సర్పంచ్ చేరెడ్డి సమ్మిరెడ్డి, చిలుముల రఘు, కళ్లెపు వెంకన్న, చిన్న భిక్షంరెడ్డి, లింగయ్య, పగిడిపాల వెంకన్న, గంధసిరి ఉపేందర్, మేకపోతుల రామస్వామి, కల్లెపు అశోక్, పెంటిక వెంకట్రాములు, సంతోశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గొల్లచర్లలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కళ్లెపు నారాయణ

రామాలయ నిర్మాణానికి విరాళం

చిన్నగూడూరు, ఏప్రిల్ 17 : మండలంలోని ఉగ్గంపల్లిలో నూతన రామాలయ నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు వచ్చారు. అందుకోసం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎంపీటీసీ భర్తాపురం ఉదయమ్మ కొమిరెల్లి ఆలయ నిర్మాణానికి రూ.51,516 విరాళంగా గ్రామస్తులకు అందజేశారు. శ్రీరామనవమిని సందర్భంగా అందించగా గ్రామస్తులు అభినందించారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆయూబ్‌పాషా, మాజీ సర్పంచ్ పూలమ్మ మల్లేశ్, రాంసింగ్, సత్యం, గంగరాజు, మంజుల, అంబరీష ఉన్నారు.

త్వరలోనే రైతు రుణమాఫీ

- సీఎం సభను జయప్రదం చేయాలి
- ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 17 : ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఆర్టీసీ ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని తెలిపారు. రూ.500కే గ్యాస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే రూ.2లక్షల వరకు రైతురుణ మాఫీ చేయనున్నట్లు చెప్పారు. ఈనెల 19న మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ నామినేషన్ వేయనున్నారని, అదేరోజు సాయంత్రం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హారవుతారని వెల్లడించారు. ఈ సభను పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియాన్ని ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీనాయక్, రామచంద్రునాయక్, జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రరెడ్డి, పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

నెల్లికుదురు ఘన స్వాగతం

నెల్లికుదురు: ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మహబూబాబాద్‌కు వెళ్తుండగా నాయకులు నెల్లికుదురు అంబేద్కర్ సెంటర్‌లో ఆయన్ను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎదళ్ల యాదవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోల్లపల్లి ప్రభాకర్, బైరు అశోక్‌గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

దంతాలపల్లి, ఏప్రిల్ 17: విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతిచెందిన ఘటన మండలంలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని తూర్పుతండాకు చెందిన మాలోత్ రమేశ్(30) తన పొలంలో వరి కోసేందుకు మిషన్ తీసుకువచ్చి కోయిస్తుండగా అడ్డుగా ఉన్న విద్యుత్ తీగను తొలగిస్తున్నాడు. ప్రమాదవశాత్తు అతడికి విద్యుత్ షాక్‌కొట్టి మృతిచెందాడు. ఎస్సై కరుణాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 17 : పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్ సింగ్ తెలిపారు బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాకారుల బృందం ద్వారా ఓటరుపై చైతన్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం నుంచి నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అదనపు కలెక్టర్ డేవిడ్ ఏఎస్పీ చెన్నయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

లోన్స్

★SBH లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త, ఎటువంటి సమస్యలున్న Solve చేసి లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్ : 9493910808.
NTW-323304

WANTED

jobs Apply Now!

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565